నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 06, జులై 2024 పేజీలు: 04



# అధికార పార్టీలో ప్రొటోకాల్ రగడ



- చిన్నన్న, ఎమ్మెల్యే మధ్య కుదరని సయోధ్య
- ఇద్దరి నడుమ నలుగుతున్న అధికారులు, నాయకులు
- వనపర్తిలో పోటాపోటీగా వేడెక్కుతున్న రాజకీయం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి): వనపర్తిలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల రాజకీయం రోజురోజుకు వేడెక్కుతోంది. ఒకే పార్టీలో రెండు గ్రూపులు ఏర్పడి గ్రూపుల మధ్య తీవ్ర అగాధం నెలకొంటోంది. చాలా కాలం తర్వాత అధికారం వచ్చినా కలిసి మెలిసి పని చేయలేని దుస్థితి దాపురించింది. కాంగ్రెస్ సీనియర్ నేత రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డిలు ఎవరికి వారే యమునా తీరు అనే రీతిలో వ్యవహరిస్తుండడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కంఠశోష తప్పడం లేదు. ఎమ్మెల్యే పాల్గొనే అధికారిక కార్యక్రమాల్లో ఇదే ప్రాంతానికి చెందిన చిన్నారెడ్డికి క్యాబినెట్ హోదా ఉన్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇద్దరు ఏ కార్యక్రమంలో దాదాపుగా కనిపించలేదు. ఇదిలా ఉంటే గత మూడు రోజుల క్రితం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచన మేరకు ఖిల్లా గణపురం మండలంలోని కర్నె తండాలో రెండు కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి వెళ్ళిన చిన్నారెడ్డిని అధికారులతో పాటు మేఘారెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు. దీనికి తోడుగా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు సైతం ప్రారంభోత్సవాన్ని నిలిపివేయాలని స్థానిక తహసిల్దార్ పాండు ఆక్షేపిస్తూ చిన్నారెడ్డికి విజ్ఞప్తి చేశారు. దీంతో అక్కడే ఉన్న ఎంపీపీ కృష్ణా నాయక్ తహసిల్దార్ పాండుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో చిన్నారెడ్డి కల్పించుకొని అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ తనకు క్యాబినెట్ హోదా ఉన్నప్పటికీ అధికారులకు ప్రోటోకాల్ ఎందుకు గుర్తొచ్చిలేదని మౌనంగా ఉంటే విలువ తెలియడం లేదా అని, అధికారులకు నియమ నిబంధనలు పట్టవా అని నిప్పులు చెరిగారు. మిగతా 2లో..

# నల్లమలను టూరిజ హబ్‌గా తీర్చిదిద్దుతాం..







- విదేశీ పర్యాటకులు అబ్బురపడేలా ఏర్పాటుకు సిద్ధం..
- జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు నల్లమల్లలో విస్తృత ప్రచారం
- ఉమామహేశ్వరం, నిరంజన్ షావలి దర్గాలో ప్రత్యేక పూజలు
- నల్లమల్లలో శైవ క్షేత్రాలు, జలపాతాలు, వందలాది వన్య ప్రాణులున్న ప్రాంతం..
- వన మహోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం
- నల్లమల్ల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో మంత్రులు, ఎమ్మెల్యేల పర్యటన బిజీబిజీ..

వివరాలు 02లో..





# అధికార పార్టీలో ప్రోటోకాల్ రగడ



(మొదటిపేజీ తరువాయి..)

తాను సహనంతో ఉన్నందుకే ఎక్కడ ఏమి మాట్లాడడం లేదని నియోజకవర్గంలో ఏ అభివృద్ధి పని చేసినా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసినా, ఇతరత్రా కార్యక్రమాలు చేపట్టినా తాను మిన్నకుండిపోయానని చెప్పుకొస్తున్న క్రమంలోనే ఇరువు వర్గీయుల మధ్య వాదోపవాదాలు చోటు చేసుకోగా అధికారులు ఏమి సమాధానం చెప్పాలో తెలియక లోలోపల నలిగిపోతున్నారు. ఈ అంశంపై సోషల్ మీడియా వేదికగా, మీడియా ద్వారా ప్రత్యక్షంగా ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. సొంత పార్టీలోనే నాయకుల తగవును చూసి ప్రతిపక్షాలు, మేధావులు, ప్రజలు నివ్వెర పోతున్నారు. తాను సహనంతో ఉండడాన్ని అధికారులు తేలికగా తీసుకొని ఈ మధ్యకాలంలో సూగూరు బ్రిడ్జి ప్రారంభోత్సవానికి సైతం సమాచారం ఇవ్వకుండా ప్రారంభించారని ఎవరు ఒత్తిళ్లు చేస్తే అధికారులు ఇలా వ్యవహరిస్తున్నారో ప్రజలందరూ గమనిస్తున్నారని, ఇకనుంచి ప్రోటోకాల్ పాటించని నాయకులు, అధికారులను ఎక్కడికక్కడ నిలదీస్తామని హెచ్చరించారు.

## అధికారుల పాత్ర ఏంటి..?

నిబంధనల ప్రకారం ప్రోటోకాల్‌లో భాగంగా క్యాబినెట్ హోదా కలిగిన చిన్నారెడ్డిని కచ్చితంగా పిలవాల్సి ఉంటుంది. కానీ ఇన్ని రోజులుగా అధికారులు చిన్నారెడ్డికి సమాచారం ఇచ్చారా.? ఒకవేళ ఇస్తే అధికారికంగా ఎక్కడా ధృవీకరించడం లేదు. కలెక్టర్ స్థాయి నుండి ఇన్ని స్థాయిల అధికారులకు ప్రోటోకాల్ విషయంలో ఎలా వ్యవహరించాలో తెలియదా? ఒకవేళ తెలిసినా ఎవరైనా రాజకీయ నాయకులు వద్దన్నారా? రాజకీయ నాయకులు వద్దంటే అధికార పార్టీలో క్యాబినెట్ హోదా ఉన్న వ్యక్తిని ఎలా పిలవకుండా ఉంటారు. ఒకవేళ ఒత్తిళ్లు వస్తే అధికారులు నిబంధనలు పాటించకుండా ఒత్తిళ్లకు లొంగుతున్నారా? ఇలా అనేక అనుమానాలు అధికారులపై వ్యక్తమవుతున్నాయి. వీటన్నిటిని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మేఘారెడ్డి నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది. ఒకవేళ అధికారులు ఇన్ని రోజులు ప్రోటోకాల్ పాటించకుంటే బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకునేందుకు ఏ మేరకు ఎవరు చొరవ చూపుతారో వేచి చూడాలి.

# నల్లమల్లను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతాం..

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జులై 5:**

దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నల్లమల్ల అడవుల్లో ఎకో టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి పకడ్బందీ హోత్మకంగా అడుగులు ముందుకు వేస్తున్నారని మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రులు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ నరసింహ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... నల్లమల్ల అడవుల్లో శైవ క్షేత్రాలు, పక్షుల కిలకిల రాగాలు, జలపాతాలు, వన్యప్రాణులు ఉన్న ప్రాంతాన్ని అన్ని విధాలుగా ఏకో టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో టూరిజాన్ని అభివృద్ధి చేసి రాష్ట్ర ఆర్థిక వనరులను పెంపొందించనున్నట్లు మంత్రులు దామోదర రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు ఈ సందర్భంగా తెలిపారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్లలో పర్యాటకరంగం అభివృద్ధికై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని రంగాపూర్ లోని ఉమామహేశ్వర దేవస్థానాన్ని, నిరంజన్ షావలి దర్గాను సందర్శించి స్వామి వాళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.

అనంతరం అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ గ్రామ శివారులోని చింతల చెరువు వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు కలసి 75 వన మహోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలసి 350 మొక్కలు నాటడం జరిగింది. తదనంతరం నల్లమల్ల అటవీ ప్రాంతంలోని బౌరాపూర్ పెంట వరకు జంగల్ సఫారీ వాహనంలో మంత్రులు ఎమ్మెల్యేల అధ్యయన బృందం పర్యటించి, నల్లమల అటవీ ప్రాంతంలో పలు పర్యాటక ప్రదేశాలను పరిశీలించారు. ఫరహాబాద్ వ్యూ పాయింట్ ను బృందం సభ్యులు సందర్శించారు. అక్కడే పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నల్లమల్ల అటవీ ప్రాంతంలో అందమైన ,అత్యంత రమణీయమైన పర్యాటక వనరులు ఉన్నాయని, దేశ విదేశాల పర్యాటకులను నల్లమల్ల ప్రాంతంలో సందర్శించే విధంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి నల్లమల్ల ప్రాంతం ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిసే విధంగా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చెందేలా ప్రతి జిల్లాలో ప్రతి నెలలో సందర్శించి పర్యాటక రంగం కేంద్ర బిందువుగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ కర్తవ్యమని మంత్రి చెప్పారు.

టూరిజం అభివృద్ధితోపాటు తెలంగాణ నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే దిశగా రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కొన్ని దేశాల్లో వనరులు లేకపో యినప్పటికీ పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగానికి అత్యధిక వనరులు ఉన్నాయని, వాటిని ఈ రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకొని పర్యాటక రంగాన్ని మరింతగా బలోపేతం చేసే దిశగా కృషి చేసేందుకే నేడు నల్లమల్లలు స్టడీ టూర్ ను నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పురాతన సంపద, కళలు ఉన్నాయని వాటిని ఆ దిశగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న తపనతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని మంత్రి తెలిపారు.



తెలంగాణలో అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, పురాతన కట్టడాలు, కొండలు, గుట్టలు, పురాతన గొప్ప దేవాలయాలు, పురాతన కళా సంపద వనరులున్నాయన్నారు. విదేశీ పర్యాటకులను రప్పించే ప్రదేశాలు చాలా ఈ నల్లమల్ల ప్రాంతంలో ఉన్నాయని, పర్యాటక ప్రాంతాల ద్వారా స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు. తద్వారా రాష్ట్రానికి ఆదాయం కూడా సమకూరుతుందని తెలిపారు. టూరిజం మరియు ఫారెస్ట్ శాఖలు సంయుక్తంగా పీపీపీ పద్ధతి ద్వారా పర్యాటకంగా ఆదాయం పెంచే కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. అడవులను సంరక్షిస్తూ, అడవులలోని అందాలను ప్రకృతి ప్రేమికులు ఆస్వాదించే విధంగా ఆయా ప్రదేశాలను అభివృద్ధిని చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. నల్లమల్ల ప్రాంతంలో అడవులను పచ్చదనాన్ని కాపాడుతూనే తెలంగాణ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలన్నదే మా సంకల్పమని మంత్రి తెలిపారు. పచ్చదనంతో ప్రసిద్ధి గాంచిన నల్లమల్లను టూరిజం హబ్బుగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు అడుగులు వేస్తుందని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక రంగం అభివృద్ధి చెందాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు మంత్రుల ఎమ్మెల్యేల బృందం నల్లమల్ల అటవీ ప్రాంతంలో వివిధ ప్రదేశాలను సందర్శించినట్లు తెలిపారు. నల్లమల్ల అడవి ప్రాంతంలో గల బౌరాపూర్ టెంపుల్, పరహాబాద్ లో వ్యూ పాయింట్ ప్రకృతి ప్రేమికులకు చాలా ఆనందాన్నిస్తుందన్నారు. ఇలాంటి ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు నల్లమల్ల ప్రాంతంలో అనేకంగా ఉన్నాయని కావున నల్లమల్ల అడవి ప్రాంతం టూరిజం హబ్‌గా, టూరిజం డెస్టినేషన్‌గా ఉండబోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, వాకిటి శ్రీహరి, రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్.ఎం. డోబ్రియల్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హొలికేరి, పర్యాటక శాఖ డైరెక్టర్ ఇల త్రిపాఠి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, డీఎఫ్వో రోహిత్ గోపిడి, ఇతర జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉన్నతాధికారుల పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.








# అన్ని దానాల కన్నా అన్నదానము మిన్న

- వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసిన, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్..



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జులై 05:**
అమావాస్య సందర్భముగా కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయినపల్లి బాపూజీనగర్ లో శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయంలో జై హిందు కుమార్ కుటుంబ సభ్యులు, మరియు జయనగర్ చౌరస్తా నల్లపోచమ్మ ఆలయం కమిటీ, చిన్నతోకట్ట శ్రీ కట్టమైసమ్మ కమిటీ ఆధ్వర్యంలో, వివిధ ఆలయాల్లో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు పాండు యాదవ్ లు హాజరై, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, ఆలయ కమిటీ నిర్వాహకులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఒక పూట భోజనం పెట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపూజీ నగర్ నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ కుమార్ ముదిరాజ్, దుర్గయ్య, రామారావు, అజిత్, నర్సింహా, జహంగీర్, మారుతీ గౌడ్, చిన్నతోకట్ట ఆలయ కమిటీ సభ్యులు జాజుల విట్టల్ రావు, విజయలక్ష్మి, జాజుల క్రాంతి. హరిహంత్. జనపాల శేఖర్, జాజుల, నర్సింగ్ రావు, జయనగర్ నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు రామ్ గౌడ్, టింకు గౌడ్, జంపన రవి, శశిధర్ గౌడ్, పవన్, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బాసర త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన గరికపాటి సుమంత్‌కు సన్మానం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,ఎర్రుపాలెం జులై 05:**
ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన గరికపాటి సురేష్ కుమారుడు సుమంత్ ఇటీవల ప్రకటించిన బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విషయం తెలుసుకొని, శుక్రవారం నాడు ఆ బాబుని అభినందించి ,ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో కోట లోకేష్ మేకల రమేష్, పొట్ట పింజర చిట్టి బాబు బొబ్బిళ్ళ పాట్నిబురావు,గద్దల శ్రీనివాసరావు, గుండ్ల రత్నబాబు, గొల్లమందల వేణు, దర్శి శ్రీను, పుష్పరాజు, కొత్తపల్లి బాబురావు, తదితరులు పాల్గొని సుమంత్‌ను అభినందించడం జరిగింది.





# ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్స్ పంపిణీ అభినందనీయం

- నేడు పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎంతో మేధో శక్తితో ఉండాలి
- బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ చైర్మన్ కృష్ణను అభినందించిన మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని మల్లు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 05:**
నేడు సమాజంలో విద్య ఎంతో ప్రచుర్యాన్ని పొందిందని ముమ్ముందు పోటీ ప్రపంచంలో అగ్రస్థానం ఉండేందుకు విద్య ఎంతో తోడ్పడుతుందని, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని మల్లు అన్నారు. శుక్రవారం నాడు కంటోన్మెంట్ నియోజకవర్గ 3వ వార్డు మడ్ ఫోర్డ్ ప్రభుత్వ పాఠశాలకు, బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ కృష్ణ పాడిశెట్టి ఆధ్వర్యంలో, అభిబస్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలకు 10 కంప్యూటర్లను పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నందిని మల్లు, టిపిసిసి సెక్రెటరీ దండుగుల యాదగిరి, బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ చైర్మన్ కృష్ణ పాడిశెట్టితో కలిసి ప్రారంభించారు. ముఖ్య అతిథులకు ఎన్‌సిసి క్యాండేట్స్ గౌరవ వందనంతో ముఖ్య అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నందిని మల్లు మాట్లాడుతూ... విద్యార్థులకు కంప్యూటర్లు పంపిణీ చేస్తున్న




బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సభ్యులను ఆమె అభినందించారు. నేడు సాంకేతిక రంగంలోనూ విద్యారంగంలోనూ ఎన్నో మార్పులు వస్తున్నాయని నేటి అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు మారుతూ పోటి ప్రపంచంలో విజయాన్ని సాధించాలని ఉన్నత ప్రమాణాలతో మంచి భవిష్యత్తు పొందాలని, విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ఆమె తెలిపారు. బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ కృష్ణ పాడిశెట్టి మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, మా సంస్థ కూడా విద్యార్థులకు చేయూతనందించేందుకు మా యొక్క ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. పాడైపోయిన కంప్యూటర్లు మా సంస్థకు ఇస్తే వాటిని రిపేర్ చేసి, కొన్ని సాఫ్ట్ వెర్ లను అమర్చి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రెటరీ దండుగుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు ఇందిరా శోభన్, అభిబస్ ప్రతినిధి శృతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐరన్ సుప్రజా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, బాపూజీ నగర్ ప్రధానోపాధ్యాయుడు ఆశీర్వాదం, సీనియర్ ఉపాధ్యాయుడు షద్రక్ , ఉపాధ్యాయులు గణేష్, భాస్కర్, ప్రభాకర్, శిల్ప, విజయలక్ష్మి, పూర్ణిమ, శ్రీదేవి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ మద్విరాట్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి పాదుకల పూజ..

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి (ఆంజనేయ చారి)-జూలై 5:**
సంగారెడ్డి జిల్లా సదాశి పేట పట్టణంలో శ్రీ శ్రీమద్విరాట్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ విశిష్ట పాదుకలను మహామంత్ర యంత్ర జప తప నియమ నిష్ఠ యజ్ఞ యాగదులు అనునిత్యం నిర్వహిస్తుండే భక్తుల సమక్షంలో శ్రీ స్వర్ణకార సంఘం సదాశివపేట ఆధ్వర్యంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి పాదుకలను పూజ ప్రత్యేక నదులలో అభిషేకం గావించి పిదప బ్రహ్మంగారిమఠం కందిమల్లయ్య పల్లి లోనీ శ్రీమద్విరాట్ శ్రీ బ్రహ్మం గారి మఠంలో ప్రత్యేక పాదుక పూజ మహోత్సవం సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోనీ విశ్వకర్మలు శ్రీ స్వర్ణకార సంఘ సభ్యులు ఆలయ ప్రత్యుష పురోహితులు మెదక్ శ్రీనివాస చారి సదాశివపేట పురోహితులు దైవజ్ఞ శ్రీ శ్రీనివాస శర్మ గారు సదాశివపేట స్వర్ణకార వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జులై 5న కందిమల్లయ్యపల్లె శ్రీ బ్రహ్మం మఠంలో ఆషాడ మాసంలో వచ్చే గురు పౌర్ణమి సందర్భంగా పాదపూజ నిర్వహించి స్థానిక సదాశివపేట బ్రహ్మం గారి ఆలయంలో నిత్య దర్శనార్థం భక్తులకు ఆ బ్రహ్మంగారు జగద్గురువులుగా సమాజ శ్రేయస్సు యశస్సు తేజస్సుతో ప్రతినిత్యం కార్యక్రమాలు నిర్వ హించబడుతాయి ఈ కార్యక్రమానికి సంబంధించి స్థానిక సదాశివపేట విశ్వకర్మ సంఘ సభ్యులు అధ్య క్షులు విశ్వకర్మ వర్కర్స్ యూనియన్ సభ్యులు. భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాదపూజ కోసం బ్రహ్మంగారిమఠం బయలుదేరారు. శ్రీమద్వేల శ్రీ పోతులూరి వీరబ్రహ్మం కులమత వర్ణ వర్గ బేధాలు లేకుండా భవిష్యత్తును ప్రబోధించిన ధార్మిక గురువు గా సద్గురువుడయ్యాడు ప్రపంచానికి దేవుడి కన్నా గురువే గొప్ప దైవమని గురువుల ఆశీర్వాదం ఉంటే శిష్యుడైన గురువు కావచ్చుననే సిద్ధాంతం గురువు సిద్ధప్ప ద్వారా ఆదర్శ నిదర్శనం చరిత్ర చిరకాలం నిలుస్తు వస్తుంది కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్ర స్వా మి భక్తులు శ్రీ విశ్వకర్మ సంఘ సభ్యులు అధ్యక్షులు శ్రీనివాస చారి అశోక్ చారి అంబదాస్ చారి శివ శ్రీకాంత్ సింహచారి అనిల్ సందీప్ చారి చారి పురోహితులు దైవజ్ఞ శ్రీనివాస్ శర్మ గారు మరియు గౌరవ సభ్యులు పాల్గొన్నారు.



